

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 9, డిసెంబర్ 2023 | 8 పేజీలు

ఈ దారి రహదారి

విశాలాంధ్ర -రామసముద్రం: ప్రస్తుతం గడచిన నాలుగు రోజుల నుండి తుఫాను ప్రభావంతోకురిసిన వర్షాలకు రామసముద్రం మండలంలో పలు రోడ్లు దెబ్బతిని దీనస్థితికి చేరుకున్నాయి. మండలంలోని చెంబకూరు మూడు రోడ్లు వెళ్లే మార్గం వర్షంతో దెబ్బతింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు -2లో

ప్రభుత్వ పథకాలను..

సద్వినియోగం చేసుకోవాలి

అన్నమయ్యజిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంస్థ ఎస్ కె ఎఫ్ డి సి పథకం ద్వారా మంజూరైన మురుగునీటి శుద్ధి వాహనాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం -2లో

సీఎం జగన్ పాలనలోనే అభివృద్ధి సాధ్యం

డిప్యూటీ సీఎం అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే భారత దేశ చరిత్రలో ఎన్నడూ ఎరుగని జనరంజక పాలన జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్‌బి అంజాద్ బాష అన్నారు. శుక్రవారం స్థానిక నగరాజుపేట 23 వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంచార్జీ ఐస్ క్రీమ్ రవి, సాయిబాబా అనాదాశ్రమం వద్ద 24 డివిజన్ కార్పొరేటర్ ప్రమీల రాణి ల ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే" అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్‌భాష మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే, మనందరి కుటుంబాలు బాగుపడాలంటే మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలన్నారు. పేద ప్రజల కొరకు రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా, ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, నాడు నేడు ఆరోగ్యం, ఫీజు రియంబర్స్మెంట్, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, పెన్షన్ కానుక, ఇండ్ల నిర్మాణం, సచివాలయం వాలంటీర్లు, జల యజ్ఞం, -3లో

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు

విశాలాంధ్ర-పులివెందుల: మోడల్ టౌన్‌లో భాగంగా పులివెందుల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ విజయరామరాజు ఆదేశించారు. శుక్రవారం పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పట్టణంలోని మెడికల్ కళాశాల , మండల మినీ సెక్రటరేట్, సెంట్రల్ బోలే వార్డు పనులను పరిశీలించారు. వివిధ దశల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వాటికి కేటాయించిన గడువు లోపల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సిటీ సెంట్రమ్, సెంట్రల్ బోలే వార్డు, మండల మినీ సెక్రటరేట్ లో జరుగుతున్న -2లో

పించా ప్రాజెక్టుపై ప్రభుత్వ నిర్లక్ష్యం..

రైతులకు శాపం

సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర -సుండుపల్లె : యర్రపురెడ్డి ఆదినారా యణ రెడ్డి పించా జలాశయం మట్టి కట్ట కొట్టుకు పోయి మూడు సంవత్స రాలు అవుతున్న ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడంతో రైతులకు శాపంగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ లు పేర్కొన్నారు.శుక్రవారం పించా ప్రాజెక్ట్ ఆదినారాయణ రెడ్డి జలాశయంను సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలం లో ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఉంటే నేడు ప్రాజెక్టులో నీరు పుష్కలంగా నీరు నిల్వ ఉండేదని ఎగువ ప్రాంతంలో భారీ కురిసిన వర్షపు నీరు వృధాగా నిరుప యోగంగా నది పాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవడంలో పాలకులు విఫలమయ్యారని తద్వారా వందల ఎకరాల రైతులకు గత మూడు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి నిధులు మంజూరు చేసి తక్షణమే ప్రాజెక్టు నాణ్యమైన పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి

- రోగులకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలి
- ఈ నెల 21న వందపడకల ఆసుపత్రి ప్రారంభానికి చర్యలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కార్పోరేట్ కు ధీటుగా రాయచోటి వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుదామని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి హోదాలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్, ఫమీదా లతో కలసి ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారన్నారు. ఇక్కడి పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం భరోసా కలిగేలా సేవలు అందేలా చూడాలన్నారు. లీవ్, డిప్యుటేషన్ల తో ఖాళీ వైద్యుల పోస్టులను త్వరిత గతిన భర్తీ చేసుకోవాలన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రారంభానికి ముందే ఇప్పటి నుంచే వసతులను పెంచాలన్నారు. మూడు ఆపరేషన్ల థియేటర్లను అందుబాటులోకి త్వరగా తీసుకు రావాలన్నారు. ఏసీలు, లిఫ్ట్ ల ఏర్పాటుపై చర్చించారు. ఆక్సిజన్ ప్లాంట్ వాడకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏయే విభాగాలకు ఎన్నెన్ని ఆక్సిజన్ బెడ్లు అవసరమో ఆయన ఆసుపత్రి పర్యవేక్షకుడు డా టి డేవిడ్ సుకుమార్ తోనూ, వైద్యాధికారులతో ఆరా తీశారు. ఆక్సిజన్ ను నిల్వఉంచే ఏర్పాట్లపై చర్చించారు. సమిష్టి కృషి సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలన్నారు. వైద్య పరీక్షల నిర్వహణపై ఆయన ఆరా తీశారు. నూతన భవనాలలో సోమవారం నుంచే వైద్య సేవలు ప్రారంభం కావాలన్నారు. విభాగాల కేటాయింపు, వైద్య పరికరాలు ఏర్పాటు చర్యలను ఇప్పటీ నుంచే ప్రారంభించా లన్నారు. త్రాగునీటి సరఫరా చర్యలును త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. రోజూ సుమారు 750 మంది కి పైగా ఓపి కి రోగులు వస్తున్నారని, వారికి నాణ్యమైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందింసీ గాలని వైద్యాధికారులకు సూచించారు. అల్ట్రా సౌండ్ పరీక్షలలో మహిళలకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. మెడికల్స్, సర్జికల్ విభాగాల నిర్వహణకు ఏడాదికి రూ 80 లక్షల మేర వ్యయం అవుతాయని అధికారులు తెలిపారు. ట్రామా కేర్, కార్డియాలజీ సేవల ఏర్పాటుకు కృషి చేద్దామన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగణకు మరింత చర్యలు చేపట్టాలన్నారు. ఆర్చి, రహదారుల నిర్మాణాలపై ఆయన -2లో

ఈకేవైసి పూర్తి చేయాలి : తహశీల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష అదేశాల మేరకు ఇకెవైసి పూర్తి చేయాలని తహశీల్దార్ బి. రామమోహన్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విఆర్ఓ ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003 ముందు ఇచ్చిన డికెటి భూములన్నింటిని రెగ్యులర్ చేయాలని ఆదేశించారు. డికెటి పొందిన వారికి అందరికీ వచ్చే మంగళవారం డిసెంబర్ 12 న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అద్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈలోపు ఇకెవైసి పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్ ను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోజు వారి ప్రొగ్రెస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశిం చారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. నిర్లక్షం పనికిరాదన్నారు. ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయకపోతే ఇబ్బంది పడతారన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దారు డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డిటి మానస, సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, విఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మైదుకూరు : డిసెంబర్ 27 న జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామికి ఇవ్వడం జరిగింది. నోటీసు ఇచ్చిన వారిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్య దర్శి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు గవ్వల వెంకటసుబ్బ య్య మైదుకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కళ్యాణ్, మహేంద్ర, హరి, కుమార్, సత్యరాజ్, ఆదినారాయణ, బాలు, జర్నీయ, సాయి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ ప్రాంతాలతో పాటు కమలాపురం, వీరపునాయునిపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం (నేడు) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సమయంలో ఆయా సబ్‌స్టేషన్లలో మరమ్మత్తు పనులు, విద్యుత్ తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం వంటి పనులు చేపడుతామని ఆయన వివరించారు. విద్యుత్ సరఫరాలో కలుగు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఈ దారి రహదారి

(మొదటి పేజీ తరువాయి) ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. వాహనదారులు ఈ దారి రహదారి అంటూ వ్యంగంగా మాట్లాడుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు చేస్తున్నారు.

.. పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి) పనుల తీరుపై అధికారులతో వన్‌టూవన్ సమీక్ష నిర్వహించారు. ఆయా పనుల్లో వేగం పెంచేం దుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పట్టణంలో పనులు చేపట్టాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావా లని అధికారులను కోరారు. ఆయన వెంట మున్సిపల్ ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ , కమిషనర్ నరసింహారెడ్డి, వివిధ శాఖల ఈఈలు, డీఈలు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక వేంపల్లె రోడ్డు నాలుగు రోడ్ల కూడలి వద్ద శుక్రవారం ఓ ట్రాక్టర్ ద్వారా తృటిలో పెనుప్రమాదం తప్పింది. పెద్దనపాడు గ్రామానికి చెందిన ఓ రైతు తన ట్రాక్టర్‌పై ఎర్రగుంట్లకు వచ్చి తిరిగి గ్రామానికి వెళ్లే సమయంలో తన అవసర నిమిత్తం వేంపల్లె రోడ్డులో ఆపి ట్రాక్టర్‌కు తాళాలను అలాగే ఉంచి పక్కకు వెళ్లడం జరిగింది. అక్కడి ఓ మిక్చర్ బండి వ్యాపారి ట్రాక్టర్ తన దుకాణానికి అడ్డంగా ఉంచారన్న ఉద్దేశ్యంతో సదరు ట్రాక్టర్ తాళాలను తిప్పడం జరిగింది. ట్రాక్టర్ గేరులో ఉన్న కారణంగా ముందుకు దూసుకువెళ్లడంతో మిక్చర్ బండితో పాటు జామకాయల తోపుడు బండ్లను ఢీకొడుతూ అక్కడికి సమీపంలో నిలిపిఉన్న ద్విచక్రవాహనంపైకి (స్కూటీ) దూసుకెళ్లింది. ట్రాక్టర్ స్కూటీపై ఎక్కడంతో సదరు స్కూటీ నుజ్జునుజ్జు అయింది. తోపుడుబండ్ల వ్యాపారులు రోడ్లపైనే తమ బండ్లను ఉంచి వ్యాపారాలు కొనసాగిస్తున్న నేపథ్యం లోనే ఈ ప్రమాదం జరిగిందన్న వాదన బలంగా వినిపించింది. పోలీసు శాఖ అధికారులు మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకోకముందే ట్రాఫిక్‌కు అంతరాయంగా నిలుపుతున్న తోపుడుబండ్లను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

కన్నుల పండువగా అయ్యప్పస్వామి పడిపూజ

విశాలాంధ్ర- యర్రగుంట్ల: స్థానిక కడప రోడ్డు మహేశ్వరా నగర్‌లోని శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రముఖ వ్యాపార వేత్త, ట్రాన్స్‌పోర్టు అధినేత కల్లూరు గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అయ్యలూరు కిరణ్‌కుమార్‌శర్మ చేతుల మీదుగా శుక్రవారం శ్రీఅయ్యప్పస్వామికి అభిషేకాలు, పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. గంగాధర్‌రెడ్డి అయ్యప్పస్వామి భక్తులు భిక్ష ఏర్పాటు చేశారు. బాణాసంచా పేలుళ్ళు, అయ్యప్పస్వామి భక్తి గీతాల మధ్య కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి కుటుంబసభ్యులు , బంధువులు, స్నేహితులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

.. సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) కోసం వివిధ సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. అన్నమయ్య జిల్లాలో స్వచ్ఛత ఉద్యమి యువజన పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పనిచేయుచున్న సఫాయి కర్మచారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 31.67 లక్షల విలువ చేసే మురుగునీటి శుద్ధి వాహనాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వ సబ్సిడీ 15.06 లక్షలు పోగ మిగిలిన 16.60,946 రూపాయలు 72 కంతులలో లబ్ధిదారుడు తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటసుబ్బయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర- కొండాపురం: వైకాపా అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెలుతుందని, రాబోయే 2024ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని వైకాపా మండల కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి, పొట్టిపాడు రాజ నరసింహారెడ్డి, పి.అనంతపురం పెద్దిరెడ్డిలు పేర్కొన్నారు. వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఓబన్న పేట సచివాలయం పరిధిలో గల గండూరు గ్రామంలో వైసీపీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మళ్లీ జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, అందులో భాగంగా వైకాపా అధికారం ఏపట్టిన తరువాత పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండా ఇచ్చినిమాట ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని, 1వ తేది రాగానే పాలవారి కంటే ముందే వాలంటరీలు ఇంటింకి వచ్చి పెన్షన్లు అందిస్తున్నారని వివరించారు. గతంలో మాదిరి ప్రజలు మండల కేంద్రాల్లో కార్యాలయాలకు వెల్లి ఇబ్బందులు పడకుండా సచివాలయం వ్యవస్థ తీసుకువచ్చి పాలన సులభం చేశారని పేర్కొన్నారు. కావున ప్రజలు మంచి చేసే వైకాపా ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండ్లూరు బాలనాగిరెడ్డి, చౌటిపల్లె లింగేశ్వరరెడ్డి, ఓబన్నపేట సర్పంచు గోపీనాథ్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి

(మొదటి పేజీ తరువాయి) ఆరా తీశారు. ఈ నెల 17 నుంచి 21 వ తేదీలోగా వందపడకల ఆసుపత్రి భవన నిర్మాణాల ను ప్రారంభించేందుకు సిద్ధమవుదామన్నారు.

డయాలసిస్ కేంద్రం మరింత అభివృద్ధి: డయాల్ సిస్ కేంద్రం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న డయాల్ సిస్ కేంద్ర భవనాన్ని కూడా నూతన భవనాలలోని అన్ని వసతులుతో కూడిన భవనంలోకి మార్చాలన్నారు. ప్రారంభానికి సిద్దమవుతున్న నూతన భవనాలను శ్రీకాంత్ రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్చిలు, రహదారుల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మంచి చెట్లు నాటి పచ్చదనం పెంపొందించాలని మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, వైద్యాధికారులుకు ఆయన సూచించారు. మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా బండారు కిరణ్ కుమార్, డా రెడ్డి మహేశ్వర రాజు, డా రెడ్డి భాస్కర్ రెడ్డి, డా లక్ష్మీ ప్రసాద్, డా కోటేశ్వరి, డా ఖదీర్, ఏ పి ఎం ఎస్ ఐ డి సి డిఈ రాజగోపాల్ రెడ్డి,కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, కొలిమి ఛాన్ బాష, షబ్బీర్, ఫయాజ్ అహమ్మద్, రియాజ్, గౌస్ ఖాన్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, అన్నా సలీం, కొత్తపల్లె ఇంతియాజ్. తదితరులు పాల్గొన్నారు.

ఛలో కడప కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర- కడప రూరల్ : ఈనెల 10 వ తేదీన కడప నగరంలో తలపెట్టిన చలో కడప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చాంద్ బాషా పిలుపునిచ్చారు. పట్టణంలోని సత్రం బడిలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 85000 మంది పేద మహిళా కార్మికులు కనీస వేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగ అభద్రతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలకు పైగా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వెట్టిచాకిరి చేస్తూ ప్రభుత్వ పథకాన్ని నడిపిస్తున్నారన్నారు. ఇలా చాలా సమస్యలతో మధ్యాహ్నం భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం కడప వేదికగా చలో కడప కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు విశేష సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ధర్మాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర- కడప రూరల్: సనాతన హైందవ ధర్మాన్ని కాపాడుకుందామని గురూజీ రాచకొండ రవీంద్రనాథ్ శర్మ, రాయలసీమ ధర్మ ప్రచారక్ చౌదూరు ఈశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం గురిజాల పంచాయతీ పరిధిలో గురుకుంట ఆంజనేయ స్వామి ఆవరణలో శుక్రవారం సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి ఆచరిస్తున్న హైందవ సనాతన ధర్మాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధర్మం వీడితే కలిగే నష్టాలు మతం మారితే మన దేశానికి కలిగే నష్టాలు, ధర్మం గొప్పతనం తదితర విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దలు భాస్కర్ రెడ్డి, గురు కుంట అప్పస్వామి ఆలయం చైర్మన్ సుదర్శన్ రెడ్డి, గురు కుంట ఆంజనేయస్వామి ఆలయం చైర్మన్ రాఘవరెడ్డి వెంకటరెడ్డి, దివాకర్ రెడ్డి, సాయి శివ రెడ్డి పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర-తొండూరు: ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం వంటిందని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యుడు పైడిపల్లి కిశోర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు అర్హులన్నారు. అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం కూడా విజ్ఞప్తి చేస్తోందన్నారు. అందుకు బిఎల్ఓల ద్వారా ఓటు నమోదు ప్రక్రియ చేపట్టిందన్నారు. ఆధార్‌కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, పాస్‌పోర్టుసైజు ఫోటో తీసుకుని బిఎల్ఓలకు వద్దకు వెళితే ఓటు నమోదు చేస్తారన్నారు. 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18సంవత్సరాలు వచ్చినా కూడా ఓటు నమోదుకు అర్హులని భారత ఎన్నికల సంఘం తెలుపుతోందన్నారు. 2024వ సంవత్సంలో కొత్త ఓటరు జాబితా విడుదలకానున్న నేపథ్యంలో చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నేడు అనగా శనివారంతో ఓటు నమోదు ప్రక్రియ ముగియనుండటంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా కిశోర్ కోరారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(ఏపీసీఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ వసతిగృహాలు, కస్తూర్బా పాఠశాలల్లో మరియు బద్వేల్ టౌన్‌లోని బీసీ హాస్టర్ నందు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ అండ్ రాయలసీమ జోన్ చైర్మెన్ ఎన్.రవిబాబు, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కళ్యాన్, రాయలసీమ జోన్ కన్వీనర్ పి.ప్రభాకర్, బద్వేల్ నియోజికవర్గ చైర్మెన్ రవిచంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అయినటువంటి ప్రేమ్ మరియు నాయబ్‌లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండి వినియోగదారుల ఫోరం యొక్క విధివిధానాలు, వ్యాపారస్తులు వినియోగదారులకు చేస్తున్న మోసాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. కొన్న ప్రతి వస్తువుకు బిల్లు తీసుకొని ఆ వస్తువులో నాణ్యత లేనిచో వారిపై చర్యలు తీసుకునేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం ఇంటిగ్రేటెడ్ అధికారులు మునీయ్య, నరసింహారెడ్డి, విజయమ్మ, వెంకటేశ్వరమ్మ, కస్తూర్బా ఇంచార్జ్ ఎస్‌ఓ విజయలక్ష్మి వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌కం ట్యాక్స్ చెల్లించారా ఎమ్మెల్యే గారు..

రెండున్నర సంవత్సరాలలో రూ.150కోట్లు ఎలా సంపాదించారు: టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గురువారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు రూ.150కోట్లు చెల్లిస్తే మా ఆస్తులు అన్ని రాయిస్తామని పేర్కొన్నారని, రూ.150కోట్లు ఏ వ్యాపారం చేసి సంపాదించారని, ఆ డబ్బుకు ఇన్ కం ట్యా క్స్ చెల్లించారా అని టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అభివృద్ధి గురించి చెప్పమని అడిగితే ప్రజలను పక్కదోవ పట్టించే విధంగా రూ.150కోట్లు టీడీపీ వారు చెల్లిస్తే ఆస్తి రాయి స్తామని తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రొద్దు టూరుకు ఏడాదికి రూ.500కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తామని, మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తానని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పుడం మాత్రం ప్రజలను మభ్యపెట్టేలా ప్రయత్నం చేస్తున్నాడని, ఇది ప్రొద్దుటూరు ప్రజలు గమనించాలన్నారు. 2019 ఎన్నికల సమయంలో కోటి 20లక్షల ఆస్తి చూపించారని, ఆనాడు కారుకు కూడ ఈఎంఐ కట్టలేని పరిస్థితి అన్నారు. మరి ఈ రోజు రూ.150 కోట్లు ఎలా సంపాదించారో ఏ వ్యాపారం చేశారో తెలపాలన్నారు. ఇటీవల ఎమ్మెల్యేనే ఒక పత్రిక సమావేశంలో గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో రెండు సంవత్సరాలు కరోనాలో రాష్ట్రం అతలాకుతలం అయ్యిందన్నారు అని, మిగిలిన రెండున్నర సంవత్సరాల కాలంలోనే ఈ రూ.150కోట్లు ఏఏ వ్యాపారం చేసి సంపాదించారో తెలిపితే ప్రొద్దుటూరులో ఉన్న వ్యాపారస్తులతో పాటు తాము కూడ అదే వ్యాపారం చేస్తామని అన్నారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ఆస్తులు మాత్రమే కాదు బినామీ పేర్లతో ఎంత ఆస్తులుండేది ప్రజలకు తెలపాలన్నారు. చౌటపల్లెలో ఎస్సిల భూములు, సుందరయ్య కాలనీలోని ఎస్టీల భూములు కాజేసిన వాటి విలువ వివరించలేదని, ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలపై మా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ఒక అధికారిని నియమించి అవినీతి బయటపెడతామని అన్నారు.

..అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి) జగనన్న భూహక్కు భూ రక్ష తదితర ఎన్నో కార్యక్రమా లను ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం జరిగిందని ప్రజలందరూ జగనన్న వైపే ఉండాలని ఆశీర్వదించాలని అన్నారు. జగన న్న ఉంటేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు అని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల క్యాలండర్ ను రూపొందించి ప్రజల చెంతకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని అన్నారు. కరోనా సమయంలో గత ప్రభుత్వ నాయకులు ఎవరు కూడా ప్రజల అందుబాటులో లేరని జగనన్న ప్రభుత్వంలో ప్రతి నాయకుడు ప్రజల చెంతనే ఉండి సహాయ సలహాకారాలు అందించడం జరిగిందని అన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అన్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంచార్జీ ఐస్ క్రీమ్, 24 డివిజన్ కార్పొరేటర్ ప్రమీల రాణి, కార్పొరేటర్స్ షేక్ మహమ్మద్ షఫీ, మల్లికార్జున, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు నరపు రెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, సుబాన్ బాషా, జయచంద్రా రెడ్డి, 11 వ డివిజన్ ఇంచార్జ్ భాస్కర్ వర్మ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఆదినారాయణ, వినోద్, మౌలా, నాయకురాళ్ళు టి.వి. సుబ్బమ్మ, ఇతర నాయకులు, నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ చైతల్య ఆధ్వర్యంలో స్థానిక ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాషా, మేయర్ కె.సురేష్‌బాబు పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆ ప్రభువు కృపతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహైల్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, సేవదల్ అధ్యక్షులు సమరనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ బంగారు నాగయ్య, కార్పొరేటర్లు మల్లికార్జున, కిరణ్,నాయకులు రామ్మోహన్ రెడ్డి, శ్యాంసున్, సునీల్, షఫీ ఊళ్ళ, బుజ్జి నాగేంద్ర, తులాసమ్మ, పద్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో భైరవ స్వామి ప్రతిష్ట వనమహోత్సవ కార్యక్రమం.ప్రతిష్ట వనమోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు ప్రజలు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మను మరియు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్నను శాలువాలతో సత్కరించిన సర్పంచ్ సుధాకర్. ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన 5000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఏర్పాటు చేసిన పోరుమామిళ్ల రాయల్ సేవా సమితి సభ్యులు. అత్యంత వైభవంగా భైరవ స్వామి ప్రతిష్ట వనమహోత్సవ కార్యక్రమం.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి, సరస్వతీ పీఠాధిపతి శివరామకృష్ణయ్య స్వాములు, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, పోరుమామిళ్ల రాయల సేవా సమితి గౌరవ అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ మరియు సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 3వ డివిజన్ రామాంజనేయపురంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి మాధవి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే పథకాల గురించి ప్రజలకు వివరించి, సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సర పరిపాలన కాలంలో అభి వృద్ధి శూన్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమన్నారు.జనసేన టిడిపి పొత్తుతో రాష్ట్రంలో విజయ ఢంకా మోగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కడప నగరంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని చిన్నపాటి వర్షానికి నగరం మొత్తం అతలాకుతలమై కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కనీసం అంజాద్ భాష ప్రజల స్థితిగతులు కూడా తెలుసుకోలేదన్నారు. కడప నగరంలో ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అంజాద్ భాషా అనుచరులకు తెలియాలన్నారు. అంజాద్ బాషా డిప్యూటీ సీఎం పదవి భూఆక్రమణలకు చేయడానికి వాడుకున్నాడు తప్ప, ప్రజలకు సేవ చేయడానికి కాదన్నారు.

10న భగవద్గీత పోటీలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 10న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు కడపలో నిర్వహించడం జరుగుతుందని కడప జిల్లా టీటీడీ ధర్మ ప్రచార మండలి సభ్యులు తుపాకుల శ్రీనివా సులు తెలిపారు.ఆరు, ఏడు తరగతులు జూనియర్ విభాగంగాను, 8, 9 తరగతులు సీనియర్ విభాగంగాను మూడవ అధ్యాయం కర్మయోగం 30 శ్లోకాలపై పోటీలు ఉంటాయన్నారు. అలాగే సంపూర్ణ భగవద్గీత మీద 18 సంవత్సరాల లోపు జూనియర్ విభాగంగాను 18 సంవత్సరాల పైబడిన వారు సీనియర్ విభాగంగాను పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులు ఉంటాయన్నారు. శ్రీ లలితా పంచా యతన దేవాలయము, కడప రాజంపేట హైవే, శ్రీ విద్యాపురం కడప నందు భగవ ద్గీత పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కనుక తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలు ధార్మిక సంస్థలు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగా కోరుతున్నామన్నారు. ఆసక్తి గలవారు వివరాల కొరకు 949280 5446 నంబర్ ను సంప్రదించాలన్నారు.

తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్‌కి అరణ్యవాసం ముగిసింది

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉభయ తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాసం ముగిసిం దని, గత వైభవం తిరిగి ప్రారంభమైందని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మెన్ డా.నర్రెడ్డి తులసీరెడ్డి తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తులసీరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెహ్రూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తెలిపారు. రాష్ట్ర విభజన కారణంగా 10సంవత్సరాలు అధికారం కోల్పోయి అరణ్యవాసం చేయవలసి వచ్చిందని అన్నారు. తెలంగాణలో 10సంవత్సరాలు అరణ్య వాసం ముగిసిందని కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అదేవిధంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడ అరణ్యవాసం ముగిం చు కొని అధికారంలోకి వస్తుం దని ధీమా వ్యక్తం చేశారు. నిన్న కర్ణాటక, నేటికి తెలంగాణ, రేపు ఆంధ్రప్ర దేశ్ అన్న నినాదంతో కాంగ్రెస్ ముందుకు పోతుం దని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, తెలంగాణలో 6గ్యారంటీలు అమలు చేసినట్లే ఆంధ్రప్రదేశ్ లో 6సూత్రాలు అమ లు చేస్తామని అన్నారు. ఈ సమా వేశంలో కాంగ్రె స్ పార్టీ నాయ కులు జిలానీ బాష, సుగవాసి రామాంజినే యులు, అబ్దుల్ రషీద్, సైమన్, పాల్గొన్నారు.

KSRM COLLEGE OF MANAGEMENT STUDIES
KSNR
MANAGEMENT/ SPOT ADMISSIONS FOR MBA 2023-2024
(ICET CODE:KSRM)
A few leftover seats are available in MBA. All the eligible candidates are requested to attend in person along with Original Certificates on or before 12.12.2023. Amissions are mada as per the guidelines of APSHCHE.
PRINCIPAL
ksrmcmsofficial www.ksrmmba.ac.in 9849392584

అయోధ్య రామ మందిరం అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర-గాలివీడు: అయోధ్య నుంచి గాలివీడు మండలానికి వచ్చిన రామ మందిరం అక్షింతలను వివిధ దేవాలయాలకు పంపిణీ చేసినట్లు విహెచ్పి మండల ప్రఖండ ఇంచార్జ్ కుడుముల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గత నెల 22వ తేదీన అయోధ్య రామ మందిరం నుంచి అక్షింతలు మండలంలోని నూలువీడు పంచాయతీ నాగూరి వాండ్లపల్లె సమీపంలోని ఈశ్వరుని ఆలయానికి చేరుకున్నాయని అక్షింతలను ఆ దేవాలయంలో వుంచే ఏర్పాటు. చేశామన్నారు. అయోధ్య రామ మందిరం పూజారుల ఆదేశానుసారం శుక్రవారం మంచి రోజు కావడంతో మండలం లోని వివిధ గ్రామపంచాయతీలలోని దేవాలయాల పూజారులకు అక్షింతలను అందజేశామని పేర్కొన్నారు. పంపిణీ చేసిన ఈ అక్షింతలను జనవరి ఒకటో తేదీ నుంచి ఆయా దేవాలయాల పరిధిలోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్ పల్లి ప్రఖండ అధ్యక్షులు ఎస్ రామాంజనేయరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆవుల నాగరాజా,అయ్యప్ప స్వాములు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

నల్లచెరుపల్లిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప రూరల్: వేముల మండలం నల్లచెరువుపల్లి గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ అన్న కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి బిటెక్ రవి సోదరుడు మండల పరిశీలకుడు మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సనియర్ నేత అజ్జగట్టు రఘునాథరెడ్డిలు పాల్గొన్నారు. టీడీపీ జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోలో వివరాలను వారు ఇంటింటి కి తెలియజేశారు. కార్యక్రమంలో వేముల మండల ఇన్‌చార్జి బ్రహ్మయ్య, చిన్న అంకిరెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, నారేపల్లి రమణ రెడ్డి, నాగభూషణంరెడ్డి, ఓబులరెడ్డి యాదవ్, విశ్వనాథరెడ్డి, బాలపుల్లారెడ్డి, సత్యమారెడ్డి, రాజారెడ్డి, దరణేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి 'నవరత్నాలు'

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని ప్రతి కుటుంబానికి నవరత్నాలు లలోని ప్రతి పథకం లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయం త్రం మండలంలోని తొర్రివేముల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, వైకాపా నేత చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి కుటుంబానికి అమ్మఒడి, వసతి దీవెన, విద్య దీవెన, గృహనిర్మాణం వంటి పథకాలు లబ్ధిదారులకు అందుతున్నా యని తెలిపారు. ఇంకా ఎవరికైనా అర్హులైన వారు పథకాలు అందుకుంటే మండల అధ్యక్షురాలి కార్యాలయం లో సంప్రదించా లని కోరారు. జగనన్న కాలనీలలో సిమెంట్ రోడ్లు, విద్యుత్ సరఫరా, నీటి సదుపాయలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, వైసీపీ నేతలు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వైకాపా కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తుఫాను వలన నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం మంజూరు చేసి ఆదుకుంటామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం విపిఆర్ కండ్రిక గ్రామపంచా యతీ పరిధిలోని గ్రామ సచివాలయం వద్ద జరిగిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతులకు నష్టపరిహారం మంజూరు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ముందు ఉన్నారన్నారు. ఇది రైతుల ప్రభుత్వం అన్నారు. శాశ్వత భూ హక్కు పత్రాలను కూడ ఇస్తున్నామన్నారు. రైతు శివరామ రాజుకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం అందించారన్నారు.రైతులకు జరిగిన పంట నష్టపరి హారం వెంటనే అంచనా వేసి జిల్లా కలెక్టర్ కు పంపించాలని అధికారుల ను ఆదేశించా మన్నారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, జడ్పిటిసి రత్నమ్మ, మాజీ శాప్ డైరెక్టర్ కొండూరు రాజా ప్రతాప్ రాజు, సర్పంచి రమేష్ వర్మ, విపిఆర్ కండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, వైసిపి సీనియర్ నాయకు లు కొల్లం గంగిరెడ్డి, కంపరాజు నాగేంద్రరాజు, ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్నివిధాలా ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మిచౌంగ్ తుఫాన్ వలన ఒంటిమిట్ట మండలంలో చాలా మంది రైతులు నష్టపోయారని మండల అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన రైతుకు పరిహారం ఇచ్చేందుకు కృషి చేయాలని ఆయన వ్యవసాయ అధికారులను, హార్టికల్చర్ అధికారులను, రెవెన్యూ అధికారు లను ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గడ్డం జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సారధ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని ఒకొక్క శాఖపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ మధ్యలో గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్‌రెడ్డి సమావేశానికి రావడంతో అక్కడున్న ఎంపీపీ ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాత్రమే హాజరుకావాలని ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి చెప్పడంతో అక్కడున్న ఓబుల్‌రెడ్డి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. పక్కనే ఉన్న గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణ, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ ఇదేమిటి మధ్యలో పంపడం అనగా మీకు చెప్పే అర్హత లేదని మీరు ఆహ్వానితులు మాత్రమేనని మమ్మల్ని ప్రశ్నించే హక్కులేదని ఎంపీడీఓకు, ఎంపీపీకి, సర్పంచ్‌ల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం వారు సమావేశాన్ని బాయికాట్ చేసి వెళ్లిపోయారు. తిరిగి సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి మండలంలోని అధికారులు, రాజకీయ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-బద్వేల్ : సంగీతానికి పురాతన కాలంలో మంచి విలువలు ఉండేవని శాస్త్రీయ సంగీతం ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రాచీనమైన సంప్రదాయమని ఆధునిక యుగంలో సంగీతం సమాజంలో తగ్గిపోతోందని కావున ఇలాంటి సంగీత పాఠశాలల ద్వారా భారతి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అట్లూరు మండల ఎంపీపీ ఇన్‌చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. పద్మావతి కర్ణాటక శాస్త్రీయ సంగీత అకాడమీ శిక్షణ కేంద్రాన్ని పోతిరెడ్డి రెడ్డయ్య ముఖ్యఅతిథిగా హాజరై బద్వేల్ పట్టణంలో సిద్దవటం రోడ్డు, ఈబీఆర్ కాంప్లెక్స్ నందు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగీత శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువకులకు భక్తిభావం పెరగడం, దేశభక్తి, గౌరవం మర్యాదలు, నైతికవిలు వలు తెలిసివస్తాయన్నారు. ప్రతి ఆదివారం బద్వేల్ పట్టణ వాసులకు సంగీతం, సంస్కృతిలో భాగంగా క్లాసికల్,కూచిపూడి సంప్రదాయాలు, వయోలిన్, హార్మోనియం, భరతనాట్యం తదితర విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారని ఈ ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరుల సంఘం అధ్యక్షులు తుమ్మలూరు మునెయ్య, సంగీత అకాడమీ ప్రొప్రైటర్ నవీన్, కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కండక్టర్ వెంకటేశ్వర్లు, బంధుమిత్రులు, ఉపత్తి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ఈ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ని నిర్వహిస్తున్నట్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ కే.లత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీపడదగ్గ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్ నందు పరిష్కరించుకోవాలని సూచించారు. అనంత రం ఆమె ఆధ్వర్యంలో కోర్టు నుండి బస్టాం డు కూడలి వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసిం హులు, ఏజిపి షమీవుల్లా, మాజీ ఏజిపి షేక్ మహమ్మద్, ఓవికె క్రిష్ణారెడ్డి, హస్తవరం ఆనందకుమార్, పోలీసులు, కోర్టు సిబ్బం ది, పి ఎల్ వి, కక్షిదారు లు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్నను శుక్రవారం ఉప మండలా ధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎస్సై గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉప మండలాధ్యక్షులు ఎస్సై ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌పీ నాయకులు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు గ్రూప్-2 ఉచిత అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని శ్రీ వెంకట సాయి కోచింగ్ సెంటర్‌లో ఈనెల 10వ తేదీన గ్రూప్-2 నోటిఫికేషన్ పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నట్లు సంస్థ డైరెక్టర్ టి.దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, ఆపై విద్యార్హత కలిగిన వారికి ఇది సువర్ణ అవకాశాన్నారు. నూతన సిలబస్ ప్రకారమే గ్రూప్-2 శిక్షణ ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్‌లో పోస్టులకు జాతీయ స్థాయిలో 331 ఎగ్జి క్యూటివ్, 666 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టు లు ఉన్నాయన్నారు. 150 మార్కులతో ప్రతి ఆదివారం ప్రిలిమినరీ పరీక్ష ఉంటుం దన్నారు. టాపిక్‌ల వారీగా 5 గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు. టీచింగ్ నందు విశేష అనుభవం ఉన్న సోషియా లజీ ఫ్యాకల్టీ శంకర్‌రెడ్డిచే ఉచిత అవగా హన సదస్సు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పూర్తి వివరాలకు 9346634 795 అనే సెల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా: గంటా నరహరి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు గానీ, నాయకులకు గానీ సమస్యలు ఏమి ఉన్నా అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని రాజంపేట నియోజకవర్గ నాయకులు గంటా నరహరి అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండలం లోని రాచపల్లె గ్రామానికి చెందిన ఒంటి మిట్ట మండల తెలుగుదేశం నాయకులు సుంకేసుల చౌడయ్య వాహనంలో వెళుతూ మంటపంపల్లెదర్గా వద్ద ప్రమాదం జరిగి చేయి విరిగింది. ఈ విషయం తెలుసుకున్న గంటా నరహరి శుక్రవారం వారింటికి వెళ్లి ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకొని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, సిద్దవటం మండల ఎంపీటీసీ నాగముని రెడ్డి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మహావిష్ణువుకి ప్రీతి ఉత్పన్న ఏకాదశి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : కార్తీక పూర్ణిమ తర్వాత వచ్చే కృష్ణపక్ష ఏకాదశిని ఉత్పన్న ఏకాదశి అంటారు. ఈ ఉత్పన్న ఏకాదశి శ్రీమహావిష్ణువుకి అత్యంత ప్రీతికం మైన తిథి. ఉపవాసాలు ఆచరించవలసిన ముఖ్యమైన ఏకాదశి ఈ ఉత్పన్న ఏకాదశి. శ్రీమహావిష్ణువు శక్తి స్వరూపాలను తెలిపే ఏకాదశులలో ఇది చాలా ప్రత్యేకమైనదిగా చెబుతారు. ఉత్పన్న ఏకాదశిని కార్తీక మాసంలో విశిష్టమైన ఏకాదశిగా పేర్కొంట ారు. ముర అనే రాక్షసుడిని శ్రీమహావిష్ణువు సంహరించే సందర్భంలో ఆయననుంచి ఒక శక్తి ఉద్భవించి రాక్షసుడైన మురను సంహరించింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరుపెట్టాడు. సప్తమా తృకలలో ఒక స్వరూపమైన వైష్ణవీదేవి విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి స్వరూ పాలలో ఒకటి. అందువల్ల ఉత్పన్న ఏకాదశి ని ఏకాదశి తిథి జయంతిగా భావిస్తారు. ఈరోజు ఉపవాసం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని పురాణ వచనం. ఉత్పన్న ఏకాదశి రోజున ఉపవాసం ఉన్నవారి పాపాలు పరిహారమవుతాయి. ముర అంటే తామసిక, రాజసిక, అరిషడ్వర్గాలకు ప్రతీక.

రాయలసీమ అస్తిత్వ పోరాటానికి సవాళ్లు

రేపు ప్రొద్దుటూరులో నీటి అవగాహన రాయలసీమకు రక్ష పుస్తకావిష్కరణ సభ

విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాయలసీమ అస్తిత్వ పోరాటానికి అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయని ఆ సవాళ్లను అధిగమించడానికి రాయలసీమ సమాజంలో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతైన ఉందని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సృజన సామాజిక వేదిక కార్యాలయంలో నీటి అవగాహన రాయలసీమకు రక్ష పుస్తకావిష్కరణ సభకు సంబంధించి కరపత్రాలను విడుదల ఏశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నివసిస్తున్న నేల గురించి మనకు తెలిసింది ఎంత? మన ప్రాంత సమగ్ర అభివృద్ధికి మన వద్ద ఉన్న ప్రణాళికలు ఏమిటి? అనే విశయంలో రాయలసీమ ఉద్యమం ఏసిన కృషిని సమాజంలోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. రాయలసీమ సాగునీటి సాధనసమితి అధ్యక్షుడు బొజ్జ దశరథరామిరెడ్డి రాసిన నీటి అవగాహన రాయలసీమకు రక్ష అనే పుస్తకాన్ని రాయలసీమ నీటి లెక్కలతో సహా ఈ ప్రాంత వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో వెలువరించారన్నారు. రాయలసీమ వెనుకబడటానికి ముఖ్యంగా ఈ ప్రజల్లో అవగాహణ కొరవడమే కారణంగా ఆమె తెలిపారు. రాజకీయ అవసరాల కోసం తప్ప ప్రజాసంక్షేమం, ప్రాంత సమగ్రఅభివృద్ధి పట్ల పార్టీలకు స్పష్టత లేదన్నారు. రాయల సీమ ఉద్యమం ఈ ప్రాంతం పట్ల వెనుకబాటుతనంపై అనేక పోరాటాల నేపధ్యంలో విస్తృత అవగాహణను పెంపొదిం చిం దన్నారు. ఇంకా గ్రామీణ స్థాయి ప్రజల వరకు తీసుకువెల్లాల్సిన అవసరం ఉంద న్నారు. అందులో భాగంగా వెలువడినటువంటి దశరథ రామిరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరణ సభ ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆదివారం ఉదయం 10గంటలకు మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలోని శ్రీశక్తి భవన్‌లో పుస్తకావిష్కరణ మరియు సభ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా రైతులు, మేధావులు, ప్రజాసంఘాల కార్యకర్తలు, విధ్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ హమీద్, రాష్ట్ర కోకన్వీనర్ మహమూద్, సృజన సామాజిక వేదిక శ్రీనివాసులరెడ్డి, పౌరహక్కుల సంఘం కార్యవర్గ సభ్యులు సురేష్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తవ్వా సురేష్‌రెడ్డి, రాయలసీమ విధ్యార్థి శక్తి కార్యదర్శి హరిత, మహిళా శక్తి కార్యదర్శి వడ్ల లక్ష్మిదేవి, చైతన్యమహిళా సంఘం కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జగన్ రెడ్డి..

రైతులను ఆదుకోక పోవడం దురదృష్టకరం

- నష్టపోయిన రైతులకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున భువనేశ్వరి
- నిరుపయోగంగా పడి ఉన్న 11లక్షల టిడ్కో ఇళ్లు
- అక్కచెల్లెమ్మల కళ్లల్లో ఆనందం చూడటానికే మహిళల కోసం మహాశక్తి పథకం

అడుగడుగునా నల్లారికి నీరాజనం

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్రంలో వరుస తుఫానుల ధాటికి రైతులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ పండించిన పంటలు చేతికందక చేజారుతుండడంతో మళ్ళ,చేలు చెరువులను తలపిస్తుంటే జగన్ రెడ్డికు చీమకుట్టినట్టులేదని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతుల్ని ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం సహాయం అందించక పోవడం ఏంటని,రైతన్నకు కన్నీరు మిగిల్చి, మొద్దునిద్రలో ఉన్న వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శించారు.ఆయన పీలేరు పట్టణంలోని వెలుగు కార్యాలయం,పద్మావతి నగర్, పలువీధుల్లో బాబుషూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నా రు.ఆయన ఇంటింటా తిరిగి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను అందరికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలో మహిళలు, ప్రజలు, అందరూ అడుగడుగునా కిషోర్ కుమార్ రెడ్డికి నీరాజనం పలికారు.ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా వేల ఎకరాల పంటలు నీట మునిగి అతలాకుతలం అవుతూ దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతన్నలకు పట్టించుకోకుండా తాడేపల్లి ప్యాలెస్ లో సేద తీరుతున్న జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.తుఫాన్ ప్రభావంతో ప్రకృతి ప్రకోపానికి గురైన రైతులకు,సహాయ సహకారాలు అందించడానికి యుద్ధ ప్రాతిపదికనగా శ్రీ ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ భువనేశ్వరి సూచనలమేరకు టీడీపీ నాయకులు అందు బాటులో ఉండి సహాయం అందించ నున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పేదోడి స్వంత ఇంటికల నెరవేర్చడానికి ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద గేటెడ్ కమ్యూనిటీ తరహాలో 11లక్షల టిడ్కో ఇళ్ళు నిర్మించి పేద కుటుంబాలకు బాసటగా నిలిచి చరిత్ర సృష్టించారని వాటిని పేదలకు అందివ్వడంలో జగన్ రెడ్డి విఫలమయ్యారని,అవి నిరుపయోగంగా పడి వున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కచెల్లెమ్మల కళ్లల్లో ఆనందం చూడటానికి, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి మహిళల కోసం మహాశక్తి పథకం ద్వారా పెరిగిన గ్యాస్ ధరలనుంచి ఉపశమనం కల్పించడానికి దీపం పథకం ద్వారా గృహిణీలకు ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా అందించాలని,"తల్లికి వందనం"ద్వారా ప్రతి ఆడబిడ్డకు ఆంక్షలు, నిబంధనలు లేకుండా ఏడాదికి 15వేల రూపాయలు అందించడంకోసం తెలుగుదేశంపార్టీ శ్రీకారం చుట్టనుందని అక్క చెల్లెమ్మలకు అన్నివిధాల ఆదుకొని అగ్రస్థానంలో నిలపడమే తెలుగు దేశంపార్టీ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు, అనుబంధం సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల వారీగా దెబ్బతిన్న పంటలకు వైకాపా ప్రభుత్వం ఆదుకునేవిధంగా అధికారుల దృష్టికి తీసుకువెలతామని, ఈ విశయంపై సంబంధించిన ప్రజాప్రతినిధుల దృష్టికి కూడ తీసుకువెళతామని వైకాపా జిల్లా కార్యదర్శి మూరతోటి అలీవర్ శు క్రవారం పలుగురోళ్లపల్లె పంచాయతీలోని పలు గ్రామాలలో అధికారులు, రైతులతో కలిసి పంటలను పరిశీలన చేయడం జరిగిందని, మిచౌంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలన చేసేందుకు అధికారులు కూడ గ్రామాలలో పర్యటిస్తున్నారని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ వారి సిబ్బంది ప్రతి పంచాయతీలో తిరిగి పంటలను పరిశీలన చేస్తున్నారని, ఈ విశయంపై ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి కూడ తీసుకుపోతా మని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలను పరామర్శించిన గంటా నరహరి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని పెన్నపేరూరు తెలుగు దేశం పార్టీ మహిళా కార్యదర్శి విజయమ్మ కూతురు జ్యోతి మరియు అల్లుడు ఇద్దరూ భార్యభర్తలు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు గంటా నరహరి గురువారం విజయమ్మ ఇంటికి వెళ్లి చనిపోయిన వారి కుటుంబాన్ని పరామర్శించారు. తల్లి తండ్రులు ఇద్దరు ఒకేసారి చనిపోవడంతో వారి ఇద్దరి పిల్లలు దిక్కుతోచని స్థితిలో దుఃఖంతో నిండిపోయారు. గంటా నరహరి పెద్దమనసుతో ఇద్దరి పిల్లలకి రానున్న రెండురోజుల్లో చెరో ఒక లక్ష రూపాయల చొప్పున ఫిక్సడ్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇద్దరి పిల్లల చదువులు, పెళ్లిళ్లకు అయ్యే ఖర్చులు కూడా తానే దగ్గరుండి బాధ్యత వహిస్తానని చెప్పారు. పరామర్శించిన వారిలో గంటా నరహరితో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి, బొబ్బిలి నాయకులు కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

టీడీపీ నేత నల్లారి వెంట జనసైనికుల ప్రచారం

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు నియోజకవర్గంలో పీలేరు పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీలేరు నియోజకవర్గం అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి మరియు పీలేరు మండల అధ్యక్షుడు మోహన్ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర పవన్ కార్యదర్శి నవీన్ హరీష్ చిరంజీవి యువత అధ్యక్షుడు గౌస్ బాషా షఫీ మరియు జనసేన నాయకులు రెడ్డప్ప జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్ లో భారత సైనిక దళాల పతాక దినోత్సవం

విశాలాంధ్ర -మదనపల్లె: మదన పల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు "భారత సైనిక దళాల పతాక దినోత్సవాన్ని" మిట్స్ ఎన్. సి. సి. క్యాడెట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ మాతృభూమి కోసం తన, ధన, మాన, ప్రాణాలను ఫణంగా పెట్టిన వీర జవానులను స్మరించుకున్నారు. దేశంలో ఉన్న ప్రజలందరూ సుఖః సంతోషాలతో జీవిస్తున్నారు అంటే సరిహద్దులలో ఉన్న మన వీర జవానుల యొక్క త్యాగ ఫలితం అన్నారు. ఎన్.సి.సి ద్వారా దేశం కోసం పని చేసే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపును ఇచ్చారు. మాతృభూమికి కోసం త్యాగ నిరతిని అందించి దేశ ప్రజలందరినీ సుఖశాంతులతో ఉంచిన సైనిక వీర జవానులకు కృతజతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మిట్స్ ఎన్.సి.సి క్యాడెట్స్ వీర జవానుల సాహసాన్ని గుర్తుచేసుకొని, మేము కూడా అవకాశం వస్తే దేశ రక్షణలో పాల్గొంటం అని అన్నారు. ఎన్.సి.సి క్యాడెట్స్ కళాశాల లో వీర జవానుల సహాయార్థం సుమారు 10000 విరాళాలను సెకరించారని, సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, చిత్తూర్ కు అందజేయడం జరుతుందని వైస్ ప్రిన్సిపాల్ అన్నారు. కార్యక్రమం లో ఎన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ఏపీసీఆర్పీఫ్ అన్నమయ్య జిల్లా సదస్సు

విశాలాంధ్ర-పీలేరు:- ఏపీసీఆర్పీఫ్ అవగాహన సదస్సు కలకడ మండలం ఈ కార్యక్రమము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వై .వి రమణ అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించారు. ఇందులో పిల్లలకు ప్లాస్టిక్ అరికట్టాలి పర్యావరణం కాపాడుకోవాలి క్రమశిక్షణతో మెలగాలి శుభ్రత పాటించాలి బేటి పడావు - బేటి బచావో మంచి విషయాలతో ఈ సదస్సు నిర్వహించడం జరిగింది ఇందులో రాయలసీమ జోన్ ఇంచార్జ్ కే దర్బార్ భాష మరియు టి సుండుపల్లి మండల్ చైర్మన్ ఎస్ నాగరాజు మరియు అధ్యక్షులు కే మణి మరియు మండల సెక్రెటరీ ఎస్ కరీముల్లా మరియు హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ అడ్వైజర్ ఎస్ ఫాజిల్ ఈ సదస్సులో పాల్గొనడం జరిగింది.

దోమల అంతం మన అందరి బాధ్యత

విశాలాంధ్ర-పీలేరు:- మన ఇల్లు మరియు ఇంటి పరిసరాల్లో నిల్వ నీటిలో వృద్ధి చెందే దోమల నిర్మూలనకు మనందరం బాధ్యత వహిద్దామని డాక్టర్ రమేష్ రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం దోమల అంతం - మన అందరి బాధ్యత అంశముపై తలుపుల పి హెచ్ సి, ప్రధాన వైద్యాధికారి డాక్టరు రమేష్ రెడ్డి స్థానిక జడ్పీ హెచ్ హైస్కూలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ రెడ్డి,ఉపాధ్యాయులు, ఏఎన్ఎం నాగవేణి, సిహెచ్ఓ కుముదా, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేయండి

జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్

విశాలాంధ్ర-వాల్మీకిపురం:-రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారులు క్రీడాకారులతో సమీక్షించి విద్యార్థుల పేర్లు నమోదు చేసుకుని క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించవలసిందిగా కోరారు. అలాగే మండలంలోని వివిధ అంశాలపై స్వీకరించారు. స్థానిక సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి పంచాయతీ పరిధిలో సొంత జాగా కలిగిన సుమారు 300 మంది ఇంటి నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని హౌసింగ్ శాఖ వారు ఇంకా అనుమతి రాలేదు. అంటున్నారని ఇళ్ల నిర్మాణ అనుమతులు మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం సమర్పించారు. అధికంగా భూ సమస్యలపట్ల ప్రజలుఅర్జీలు సమర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 20 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న డీకేటి భూములను పట్టాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రతి అర్జీదారుని సమస్య ఆయన క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి అన్ని శాఖల అధికారులను హాజరుగావించి సులభతరంగా సమస్యలను పరిష్కరించే వేదికగా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్ ఫిరోజ్ ఖాన్, ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, జెడ్పిటిసి నిర్మల, మండలంలోని సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా రెడ్డిసాహెబ్

విశాలాంధ్ర-మదనపల్లి: కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా రెడ్డి సాహెబ్ నియామక పత్రం శుక్రవారం అందుకోవడంతో ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు, జిల్లా అధ్యక్షులు అల్లాబక్షుకు కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి, జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. ఆ దిశగా కార్యాచరణను రూపొందించుకుని విజయం సాధిసామని ధీమా వ్యక్తం చేశారు. కాగా రెడ్డిసాహెబ్ నియామకంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మదనపల్లె మండల పార్టీ అధ్యక్షుడిగా వై.సురేంద్రరెడ్డి, నిమ్మనపల్లె మండలాధ్యక్షుడిగా ముబారక్ ఖాన్ కు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి అల్లాబక్షు ముఖ్య అతిథిగా హాజరై నాయకులకు పదవుల కేటాయింపుతో పాటు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన వారిని గుర్తించి, పదవులు కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇవ్వడమే ఇందుకు నిదర్శనమన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి రెడ్డిసాహెబ్ చాలా కృషి చేస్తున్నారన్నారు. ఇందులోభాగంగానే ఆయన్ను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. పార్టీ కోసం కష్టపడకుండా, ప్రజా కార్యక్రమాలకు దూరంగా ఉన్న సమన్వయ కమిటీ సభ్యులను తొలగించినట్లు తెలిపారు. అలాగే మదనపల్లె, నిమ్మనపల్లె మండల పార్టీ అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. వార్డు, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లెలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకెళ్లాలన్నారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటోందని తప్పనిసరిగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ..అన్యాయ, అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ పీర్, ఎస్.కే. బాషా, మహమ్మద్ అలీ, బక్షు, నాగరాజ,చల్లా నాని, పాలేటి, సయ్యద్, శరత్రెడ్డీ, సోము, బయ్యా రెడ్డీ,అర్బాజ్ రవి , చెన్నకృష్ణ, రూతూ, మంజునాథ్ ఇంకా చాలా మంది కార్యకర్తలు, పాల్గొన్నారు.

పీలేరు నుండి మొదటి కార్డియాలజిస్ట్ డా.విష్ణు శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణమునకు చెందిన ప్రముఖ డాక్టర్లు డా రవిశంకర్ రెడ్డి, శ్రీలత దంపతులకు చెందిన కుమారుడు డాక్టర్ ఆర్.విష్ణుశంకర్ రెడ్డి డియం.కార్డియాలజీ బెంగుళూరు నందు గల ఎం.ఎస్రామయ్య మెడికల్ కాలేజీలో సీటు సంపాదించారు. యంబీబీయస్ (ఎస్ డియుయంసీ - కోలార్) నందు ఎండి (ఆర్ ఆర్ యంసీ- బెంగుళూరు నందు విద్యను అభ్యశించారు. పట్టణ ప్రముఖులు విష్ణు శంకర్ రెడ్డిని అభినందించారు.

రెడ్డమ్మ తల్లికి గాజులతో అలంకరణ

విశాలాంధ్ర-గుర్రంకొండ: చెర్లోపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ రెడ్డమ్మ అమ్మవారికి శనివారం కార్తీక మాసం త్రయోదశి ఆదివారం 10.12.2023 గాజులతో అలంకారం చేయబడును. సంతాన లక్ష్మి స్వరూపమైన గాజుల అలంకరణలో ఉన్న శ్రీ అమ్మవారిని దర్శించుకున్న వారికి సౌభాగ్యం, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణ ప్రశస్తి. కనుక భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులగుదురని ఆలయ ఈవో మంజుల తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర-కలికిరి:-కలికిరి మండల పరిధిలో ని పంచాయతీ కార్యదర్శి లకు పంచాయతీరాజ్ సర్వీసెస్ మీద శిక్షణ కార్యక్రమం కలికిరి ఎంపీడీవో ఆఫీస్ నందు ఈఓ పి ఆర్ ఆర్ డి నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈఓ పి ఆర్ ఆర్ డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ల రికార్డులు నిర్వహించడం, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పరిపాలన చేయడం, పంచాయతీ లో ఆదాయ మార్గాలను పెంచడం, పంచాయతీరాజ్ చట్టాలపై వాటినిఏవిధంగాఉపయోగించుకోవాలి మరియు పంచాయతీ కార్యదర్శులు చట్టాల తెలుసుకొని చట్టం ప్రకారం చేయాలని తెలిపారు. పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాటి ద్వారా ఆదాయాన్ని సృష్టించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గుట్టపాలెం సెక్రెటరీ గోపి, విజయేంద్ర, రుషి, శివ, డిజిటల్ అసిస్టెంట్రుహీన,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల చూపు హస్తం వైపు మల్లింది

విశాలాంధ్ర-రాయచోటి: దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ వరసగా విజయాలు సాధించుకుంటూ దూసుకు పోతువుందని, రాష్ట్ర ప్రజల చూపు కూడా హస్తం వైపు మళ్లిందని అన్నమయ్య జిల్లా డీసీసీ మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కర్ణాటకలో విజయం సాధించి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మరల తెలంగాణలో భారీ మెజార్టీతో విజయం సాధించి తెలంగాణలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం వైపు చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక మరియు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆంధ్ర రాష్ట్ర తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 2024వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి కచ్చితంగా సుమారు 30- 40 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగు పెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా మేలుకొని రాబోయే 2024వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకు పట్టం కట్టాలని ఆయన మైనార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.

పాడి పశువులకు ప్రమాద బీమాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం:మండలం కొత్తపల్లి,బండకాడ కుర్వ పల్లి,మల్లూరు ఆర్బికే, కొత్తపేట, చిన్నమండెం వెటనరీ ఆసుపత్రి లలో పాడి రైతులకు పశువుల ప్రమాద బీమా, పాల ఉత్పత్తి పై రైతులకు అవగాహన కల్పించిన డి.డి మాల కొండయ్య, ఈ కార్యక్రమంలో పశువు వైద్యాధికారి గణేష్,వారి సిబ్బంది రవికుమార్,రామ్మోహన్, రైతులు పాల్గొన్నారు. శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు పశ్చిమ రాజగోపురం కలశం జపాలు యాగశాల ప్రవేశం రుద్వీకరణముగణపతి పూజ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ గారి కుటుంబ సభ్యులు డిఆర్ఓ వారి కుటుంబ సభ్యులు మరియు దేవాదాయ శాఖ డీఈ గంగయ్య గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ పోలం రెడ్డి దశరథ రామ రెడ్డి గారు, ఆలయ చైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయమ్మ గారు ఆలయ ఈవో శ్రీ డివి రమణారెడ్డి గారు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ చైర్మన్ శ్రీమతి పోలంరెడ్డి విజయమ్మ గారు, ఆలయ ఈవో శ్రీ డివి రమణారెడ్డి గారు తెలియజేశారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పంచాయితీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామ పరిపాలన,సొంత ఆదాయ సమీకరణ అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇఒపిఆర్డి పవన్ కుమార్ తెలిపారు. ఒకరోజు జరిగిన శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ నిర్వహణ, స్వరూప స్వభావం, గ్రామ సభలు, పంచాయతీ ఆదాయం పన్నుల చెల్లింపులు తదితర అంశాలపై ఇఒపిఆర్డి పవన్ కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దివ్య,అందరు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు.

క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలిస్తున్నాం: జేసీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన అంశంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహాలున్నా వెంటనే తెలియజేయా లన్నారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు మరలా పరిశీలించడం జరిగిందని డెత్ ఓటర్లకు సంబం ధించి డెత్ సర్టి ఫికెట్ తప్పనిసరిగా ఉండా లన్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో 18 సంవత్స రాల పూర్తయిన వారం దరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఎన్రోల్ చేసుకోవడం జరుగుతోందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరినీ ఓటరుగా ఫార్మ్ 6 ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గతంలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోల ద్వారా పోలింగ్ స్టేషన్ ల వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేదీన అన్ని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లను అందుబాటులో ఉంచి ఓటర్ ఎన్రోల్ చేసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీసులను నియమించి మహిళా ఓటర్లకు సహకరిం చడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా వెంటనే పేపర్ రూపంలో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్య నారాయణ, రాయచోటి, రాజంపేట, ఆర్డీఓలు రంగ స్వామి, రామకృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

28న జరిగే జిల్లా రైతు సంఘం మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 28న జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహా సభలను జయ ప్రదం చేయాలని.. భారత కమ్యూనిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా పార్టీ కార్యదర్శి పిఎల్ నరసింహులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమాళ్ళ రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరువు విలయతాండం చేస్తుంటే ప్రధా నంగా అన్నమయ్య జిల్లాలో మొత్తం 30 మండలాలు ఉండగా కనీసం 18 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం దౌర్భాగ్యం అన్నారు. ప్రధానంగా లక్కిరెడ్డిపల్లి రాయచోటి గాలివీడు సంబేపల్లి చిన్నమండెం సుండుపల్లి మండలాలలో వెయ్యి అడుగులు బోర్లు వేస్తే తప్ప నీరు పడనటువంటి పరిస్థితి ఉండగా పంట పొలాలు పండించుకోవడానికి నీరు లేక లక్షల రూపాయలు అప్పులు చేసి రైతులు ఈరోజు ఉరి తాడుకు దాదుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశా రు. జిల్లాలో ఉండేటువంటి ప్రధానంగా పించా ప్రాజెక్టు అన్నమయ్య ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతాంగా న్ని ఆదుకోవాలని.. జరి కోన ప్రాజెక్టు నిండుకుం డలా ఉన్నప్పటికీ దానికి అనుసంధానంగా కుడి ఎడమ కాలువలకు నిధులు మంజూరు చేసి రైతాంగాన్ని ఆదుకోవడంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా విఫలమవు తున్నాయని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం పట్ల సమితి తల్లి ప్రేమను చూపకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని అలాకానిపక్షంలో జిల్లా వ్యాప్తంగా రైతు ఉద్యమాలను స్వీకారం చుడుతామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ నాయక్, దళిత కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయానికి తాళం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని మండల అభివృద్ధి కార్యాలయానికి శుక్రవారం గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, కొండ మాచుపల్లె సర్పంచ్ శివనారాయణ తాళాలు వేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ 2006లో కాంగ్రెస్ పార్టీతరపున సర్పంచ్గా ఎన్నికయ్యానని వైఎస్ఆర్ జెండా మోసి ఆయన పార్టీలో తిరిగానని అనంతరం వైఎస్ జగన్ పార్టీలో చేరి మొన్న జరిగిన ఎన్నికల్లో గొల్లపల్లె పంచాయతీ నుంచి సర్పంచ్గా ఎన్నికయ్యానని నాకు ఎంపీడీవో, ఈవోపీఆర్డీ ఇద్దరు సమావేశానికి రమ్మని ఆహ్వానం పంపి మేము అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక మమ్మల్ని బయటకు పోవాలంటు మిమ్మల్ని నామ్కే వాస్తుగా పిలిచామని మాకు ఎంపీటీసీలే ముఖ్యమని ఘోరంగా అవమానించారని లక్ష్మీనారాయణరెడ్డి జిల్లా కలెక్టర్కు ఫ్యాక్స్ ద్వారా ఎంపీడీవోను, ఈవోపీఆర్డీని సస్పెండ్ చేయాలని ఆయన లేఖ పంపారు. అనంతరం కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ మాట్లా డుతూ ప్రజాపోరా టంలో గెలిచామని మేము జగనన్న జెండా మోశామని మమ్మల్ని ఘోరంగా అవమా నించిన ఎంపీడీవో, ఈవోపీఆర్డీపై చర్యలు తీసుకోవాలన్నారు. మాకు ఆహ్వానం పంపామని మీరు ఇక్కడే ఏమి మాట్లాడేందుకు వీలు లేదని చెప్పడం దుర్మార్గమని ఆయన ఖండించారు. అంతేకాకుండా ఎంపీపీ కాని వ్యక్తిని ఎంపీపీ స్థానంలో కూర్చోబెట్టడం దుర్మార్గమని మండల ఎంపీపీగా గెలిచింది దళిత మహిళ అక్కి లక్ష్మీదేవి అని ఆమెకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆమెను సమావేశానికి పిలువకుండా కేవలం పక్కవ్యక్తులతో జరిపించడం సభ మర్యాద కాదని హేయాతనంగా ఉందని ఇప్పటికైనా అధికారులు తప్పు తెలుసుకొని తిరిగి ఇలాంటి తప్పులు చేయకుండా సభా మర్యాదను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబులిరెడ్డి, సాలాబాద్ సర్పంచ్ ప్రతినిధి అబ్బులు, సాలాబాద్ ఉపసర్పంచ్ గోర్ల వెంకటేశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

నేడు పశుపతి నాథ ఆలయంలో హిందూ ధార్మిక సమ్మేళనం

విశాలాంధ్ర-రాయచోటి: సమరసత సేవా ఫౌండేషన్ సంబేపల్లి, చిన్నమండెం మండల కమిటీల ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళనం సంబేపల్లి లోని పశుపతి నాద ఆలయంలో నేడు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 22న అయోధ్యలో శ్రీరామచంద్రుని భవ్య మందిరంలో విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకొని దేవాలయాలు కేంద్రంగా గ్రామ గ్రామాన హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం 9వ తేదీ సంబేపల్లి మండల కేంద్రంలోని శ్రీ గుహేశ్వరి పశుపతి నాద ఆలయంలో శ్రీ జయచంద్ర స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుం దన్నారు. భజన బృందాలు, దేవాలయ కమిటీలు, వినాయక మండపాల నిర్వహణ బృందాలు, వివిధ హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

వాటర్ ప్యూరుఫైడ్ ప్లాంటు ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మాసాపేటలో కడప వేంపల్లి రోడ్డు నందు లక్ష్మి వెంకటేశ్వర వాటర్ ప్యూరుఫైడ్ ప్లాంటు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆకుల వెంకటేశ్వర్లు, అన్నయ్య గార్ల ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేశారు. వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సుగవాసి సత్య, కొట్టె శీను, కొట్టె రాజశేఖర్, మన్నేరు రాజా,ముత్తుకూరు రఫీ, జమాల్, శంకర్, గోపి, అల్లబకష్, రవి ప్రకాష్, లాయర్ సతీష్ రెడ్డి, బడిశెట్టి రవి, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రాలయంలో ప్రారంభమైన పూజలు

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు పశ్చిమ రాజగోపురం కలశం జపాలు యాగశాల ప్రవేశం రుద్వీకరణముగణపతి పూజ కార్యక్రమాలు జరిగాయి. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ కుటుంబ సభ్యులు డిఆర్ఓ కుటుంబ సభ్యులు, దేవాదాయ శాఖ డీఈ గంగయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, ఆలయ చైర్మన్ విజయమ్మ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

డిసెంబర్ 27 పైన మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర- కడప రూరల్ : మున్సిపల్ రం గంలో పనిచేస్తు న్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికు లను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళుతున్నట్లు శుక్రవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో సమ్మె నోటీసును ఏఐటీయూసీ నాయకులు నగరపాలక సంస్థ కమిషనర్ సాయి ప్రవీణ్ చంద్ కి ఇచ్చారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో మున్సిపల్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ. వేణుగోపాల్,ఎల్. నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా,నగర కార్యదర్శి మద్దిలేటి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు నాయకులు వెంకటాద్రి, బక్క రాజేష్, మేలంగి రాజశేఖర్లున్నారు.

అయ్యప్పస్వామి భక్తులకు భూపేష్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొత్తకుంటపల్లె, కొత్త రోడ్డు గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి భక్తులు శుక్రవారం శబరిమలై యాత్రకు బయలుదేరారు. శ్రీ అయ్యప్పస్వామి మాల ధరించి కఠోర దీక్ష చేపట్టిన అయ్యప్పమాలదారులు అయ్యప్పస్వామి దర్శనార్థం శబరిమలైకు వెళ్లారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాళ్ల భూపేష్రెడ్డి వీరికి శుభాకాంక్షలు తెలిపి క్షేమంగా వెళ్లి దేవుడి కృపతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. శబరిమలై దర్శనం ద్వారా శ్రీ అయ్యప్పస్వామి ఆశీస్సులు తప్పక లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసిన భూపేష్ వీరికి వీడ్కోలు పలికారు. అంతకుముందు భూపేష్ అయ్యప్పస్వామి కి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఒక్క ఛాన్స్ వైసీపీకి లాస్ట్ చాన్స్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో పేదవాళ్లు బతకలేని పరిస్థితి పేదవారి జీవితాలతోఆడుకుంటున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో చివరి ఎన్నికలు అవుతాయని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆ ర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం హరినాథ్ వీధి నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నంని జగన్ రెడ్డి నట్టేట ముంచాసారు జగన్ కి 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా కూడా తేలేక పోయారని అన్నారు జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. రాష్ట్రాన్ని గుంతల అభివృద్ధి చేసి రోడ్లన్నీగుంతల మయం చేశారని అన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాలకి మోసం చేస్తూ పరిపాలన సాగిస్తున్నారు అన్నారు వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి తప్పకుండా గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి రఫీ, ఫిరోస్, రమణ, శంకర్ పాల్గొన్నారు.



యువత చూపు కాంగ్రెస్ వైపు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: దేశంలోని యువత చూపు కాంగ్రెస్ వైపు చూస్తోందని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. రాజంపేటకు చెందిన కాంగ్రెస్ నేత అత్తంజెరి శ్రీనాథ్ ఆధ్వర్యంలో రాజంపేట నియోజక వర్గానికి చెందిన బొమ్మిశెట్టి హరినాథ్, శివ, చీమకుర్తి వంశీ మరికొంత మంది వేంపల్లెలో తులసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. స్వచ్ఛందంగా పార్టీలోచేరిన వారందరిని తులసిరెడ్డి కండువాగప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగం కోసం ప్రతి యేటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండరు విడుదల చేస్తానని అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ అనేక దపాలుగా వివిధ సందర్భాల్లో హామీలమీద హామీలు గుప్పించారన్నారు. అయితే అధికా రం చేపట్టాక ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న ఏరుదాటిన తర్వాత బోడి మల్లన్న అన్న సామెతగా మారిం దన్నారు. ప్రత్యేకహోదా తీసుకురావడంతో అప్పటి టిడిపి ఇప్పటి వైసీపీ రెండు ప్రభు త్వాలు విఫలమయ్యాయన్నారు. దీంతో ఎంతో మంది యువ కులు రాష్ట్రాన్ని వదలి ఇతర ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వలస వెళ్లారన్నారు. జగన్ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి నిరుద్యోగులను విస్మరించారన్నారు. కాంగ్రెస్ హయాం లో ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లుమార్చి పబ్బం గడుపుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ఉద్యోగులకు, కార్మిక, కర్షకులకు న్యాయం జరిగిందన్నారు. అందుకే దేశమంతటా యువకు లందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరుసూత్రాలను తుచ తప్పకుండా అమలు చేస్తారన్నారు. నిరుద్యోగ సమస్యను కూడా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తారని ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : స్థానిక అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశా లలో విద్య,వైద్యం సంక్షేమ రంగాలలో వినూత్న మార్పు లు సుస్థిర అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ అనే అంశంలో సెమినార్ నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓపెన్ మైండ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి కళాశాల అధినేత చొప్ప గంగిరెడ్డి పాల్గొని వారు ప్రసంగిస్తూ, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ఒక ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని వారు కొనియాడారు, మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయం ద్వారా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభు త్వం అని వారు కొని యాడారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా పేద పిల్లలకు ఫీజు రియంబర్స్ ద్వారా పేద విద్యార్థులకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుకునే అవకాశం కల్పించడంలో జగనన్న విదేశీ విద్య ద్వారా అనేకమంది బయ ట దేశాల్లో చదవగలు గుతున్నారని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి, ఆల్ ఇండియా రేడియో ఇంచార్జ్ డైరెక్టర్ జయసింహ, సీనియర్ న్యాయవాది రాఘవరెడ్డి, ఆచార్యులు ఈశ్వర్ రెడ్డి మరియు జిల్లాలోని పలు విద్యా సంస్థల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలోని ఆశా కార్యకర్తలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణం చెల్లిం చాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ జిల్లా అధ్యక్షులు యు.మరియమ్మలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ నెల పెండింగ్ వేతనం 10వ తేదీ సమీపిస్తున్న ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు ఆశాలకు ప్రతినెల ఒకటో తారీఖున 10వేల వేతనం ఒకేసారి ఇవ్వాలని అనేకమార్లు డిమాండ్ చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నా రు. ఆశాలతో 24 గంటలు భయపెట్టి పని చేయించుకుం టున్నటువంటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆశాల వేతనాలు ఇప్పించాలన్నటువంటి విధానా న్ని అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణం ఆశా కార్యకర్తల పెండింగ్ వేతనాన్ని పెండింగ్ లో ఉన్న లెప్రసీ, మలేరియా, టిపి, డీఎల్ చెల్లించాలని డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి అమ్ములు ఉపాధ్యక్షులు పెద్ద అనసూయ, సహాయ కార్యదర్శి చిన్న అనసూయ, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చెన్నూరు : ఈనెల 10వ తేదీన కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర చెన్నూరు మండలము కొండపేట గ్రామ వంతెన వద్ద జరుగుతుంది కావున ఈ యాత్రను జయప్రదం చేయాలని మండల ప్రజాప్రజత అధ్యక్షులు పీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి విడుదల రజిని, మేరువ నాగార్జున, ఆదిమూలం సురేష్, కారుమూరి నాగేశ్వర రావు, సీదిలి అప్పలరాజు, కొలుసు పార్థసారథి, వై.యస్. అవినాష్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు, ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ప్రముఖ నటులు అలీ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరవుతారు. ఈనెల 10వ తేదీ న జరగబోయే టువంటి చెన్నూరు గ్రామం కొండపేట బ్రిడ్జి వంతెన వద్ద జరుపు బీసీ సామాజిక సాధికారిక బస్సు యాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయవల సిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమములో చెన్నూరు సొసైటీ ప్రెసిడెంట్ అల్లి శ్రీరామమూర్తి, తొగట క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి, కొండపేట సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, బి.సి.నాయ కులు దేవర శెట్టి జగన్నాథం, శంకవరం నరసయ్య, బి.సి.నాయకులు, గిద్దలూరు రామాంజనేయు లు, బిసి యువ నాయకులు నిత్య పూజయ్య, బి.సి. నాయకులు బోలా వెంకట సుబ్బ య్య , రాచినాయపల్లి సర్పంచ్ సొంటం నారాయణరెడ్డి, కొండపేట సుధాకర్ పాల్గొన్నారు.

దర్గా నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.50వేలు వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కర్నుకుంటపల్లె గ్రామంలో నూతన దర్గా నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి రూ.50వేలు వితరణగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని సదరు దర్గా నిర్మాణకమిటీ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డితో పాటు పార్టీ నాయకులు సాయిప్రసాద్రెడ్డి, మల్లు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్బాల్ పోటీలకు పల్లవి ఎంపిక

విశాలాంధ్ర-వేంపల్లె: జాతీయస్థాయిలో నిర్వహించే హ్యాండ్బా ల్ పోటీలకు విద్యార్థిని పల్లవి ఎంపికైంది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పల్లవి గత నెల 10 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో నిర్వ హించిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొ న్నారు. ఇక్కడ విశేష ప్రతిభ కనబర చడంతో జాతీయస్థాయికి ఎంపికై నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యు రాలు నారా యణమ్మ తెలిపారు. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించే పోటీలలకు పల్లవి హాజరవుతా రని తెలిపా రు. జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ చూపాలని ప్రధానోపా ధ్యాయు రాలు ఆకాంక్షించారు.

ఘనంగా వీరభద్ర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర- అట్లూరు : మండల పరిధి లోని కొండూరు గ్రామంలో వెలిసిన వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఆదివారం 10వ తేదీన వైభవంగా నిర్వహిస్తున్నామని కొండూరు ఆలయ కమిటీ సభ్యులు మరియు కడప నగరం కొత్తమద్ది కుటుం బ సభ్యులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా 6వకళ్యాణ మహోత్సవం లో వీరభద్ర స్వామి భక్తులు పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించాలని అన్నారు. వీరభద్ర స్వామి ఆలయం సుమారు 500 సంవత్సరాల క్రితం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయానా వీరభద్ర స్వామిని ప్రతిష్టించారని జిల్లాలోని అత్యం త పురాతనమైన వీరభద్ర స్వామి ఆల యం అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సంప్రోక్షణ, గణపతి పూజ, వార్షికోత్సవం పంచామృతాభిషేకం, అలంకరణ, అవహిత, దేవతా హోమా లు, మూలమంత్ర హోమం, జరుగుతా యన్నారు. అనంతరం కళ్యాణానికి వచ్చు భక్తులకు కడపనగర మేయర్ సురేష్ బాబు బంధువులు కీర్తిశేషులు కొత్త మద్ది సుబ్బయ్య గారి ధర్మపత్ని కీర్తిశేషులు కొత్త మద్ది లక్ష్మీదేవి జ్ఞాపకార్థం వారి కుమారులైన సత్యనారాయణ, కృష్ణ మూర్తి, నాగరాజు, వీరాకుమార్, శివ రాం ప్రసాద్, కుటుంబ సభ్యులు కళ్యా ణం మరియు అన్నదానం నిర్వహిస్తున్న ట్లు పవన్ కుమార్ పేర్కొన్నారు.